# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 29 సెప్టెంబర్ 2024 Digital Edition


# కూల్చివేతలు మానుకో..

## పేద ప్రజల ఉసురు పోసుకోవద్దు

ప్రజా గొంతుక డెస్క్




మూసీ ప్రక్షాళన పేరిటనదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నిర్మాణాలను కూల్చేసేందుకు సిద్ధమైన సీఎం రేవంత్ సర్కార్పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు నిప్పులు చెరిగారు. మూసీలో నీళ్లు పారించాలి అనుకుంటున్నావా..? పేదోళ్ల కన్నీళ్లు, రక్తం పారించాలి అనుకుంటున్నావా..? అని రేవంత్పై హరీశ్రావు మండిపడ్డారు. గాంధీ ఆస్పత్రి వద్ద హరీశ్రావు మీడియాతో మాట్లాడారు. హైడ్రా వేధింపులు భరించలేక.. ఆందోళనతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికే 3 ఆత్మహత్యలు జరిగాయి. ఇంకా ఎంత మందిని చంపదలచుకున్నావు. బుచ్చమ్మది ఆత్మహత్య కాదు.. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య. నీ యొక్క తప్పిదాలు, చర్యల వల్ల పేదోళ్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేని కోసం మూసీ సుందరీకరణ చేస్తున్నవ్. ఎంత మందిని పొట్టన పెట్టుకోదలుచుకున్నావ్.. ఈ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి.. వాటిని షరిష్కరించు అని హరీశ్రవు సూచించారు.గాంధీ ఆస్పత్రిలోని ప్రయివేటు మెడికల్ షాపుల వద్ద లైన్లలో నిలబడి మందులు కొంటున్నారు. ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే పారాసిటామల్, గ్యాస్ సమస్యకు వాడే మందుల్లేక విలవిలలాడిపోతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వీర్యం చేశారు రేవంత్ రెడ్డి. రెసిడెన్షియల్ హాస్టల్లో పిల్లలు అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. వ్యాధులతో లక్షలాది మంది బాధపడుతున్నారు. ఆ పనుల మీద రివ్యూ చేయమంటే కూల్చే పనిమీద పడ్డడు. నీవు పని చేయ్.. హైదరాబాద్ను నిలబెట్టే పయత్నం చేయ్. ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకో.. కూల్చివేతలు మానుకో.. పేద ప్రజల ఉసురు పోసుకోవద్దని హెచ్చరిస్తున్నాం అని హరీశ్రావు తేల్చిచెప్పారు.

# తిరుమలలో శ్రీవారిని

## దర్శించుకున్న సిట్ బృందం

ప్రజా గొంతుక డెస్క్



తిరుమలలో శ్రీవారిని సిట్ బృందం చీఫ్సర్వశ్రేష్ఠ త్రిపాఠి శనివారం దర్శించుకున్నారు. విజయవాడ నుంచి బయలు దేరిన ఆయన తిరుపతికి వెళ్లి అక్కడి నుంచి తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సమీపంలో తయారవుతున్న లడ్డూల తయారీని, వాడుతున్న సరుకులను చీఫ్ త్రిపాఠి పరిశీలించారు. ఆయన వెంట సభ్యులు సీతారామారావు, నారాయణ స్వామి తదితరులున్నారు.సాయంత్రం టీటీడీ ఈవోతో శ్యామలారావును కలిసి వివరాలు తెలుసుకోనున్నారు. తిరుమల లడ్డూ తయారిలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని ఆరోపిస్తూ ఆందోళనను జరుగుతున్న కల్తీ వ్యవహారాన్ని తేల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు దర్యాప్తు కోసం సిట్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

# ఏఐ సాయంతో న్యాయం

## జరిగేలా చూడాలి

ప్రజా గొంతుక డెస్క్




ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమ మేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయంపొందలేకపోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు.నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు.

# గనులను మింగేసిన ప్యాలెస్

## నేతపై దృష్టి పెట్టండి

ప్రజా గొంతుక డెస్క్



గనుల అక్రమాలపై సిబిఐ విచారణ జరపాల్సిందే వెంకటరెడ్డి వెనుకు అసలు సూత్రధారి ఎవరో అందరికీ తెలుసు గనులను మింగేసిన ప్యాలెస్ నేతపై దృష్టి పెట్టండి ఎపి ప్రభుత్వానికి పిసిపి చీఫ్ షర్మిల వినతి.గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన మైనింగ్ మాఫియా నేతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఎపిపిసిసి చీఫ్ షర్మిల డిమాండ్ చేశారు..ఈ స్కామ్ లో గనులశాఖ (ఏపీఎండీసీ) మాజీ ఎండీ వెంకటరెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసిన దానిపై ఆమె స్పందిస్తూ ట్వీట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీకి సంబంధించి వెంకటరెడ్డి వంటి తీగలే కాకుండా, పెద్ద డొంకలు కూడా కదలాలని పేర్కొన్నారు. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్ లో ఉన్నా విచారణ జరపాలని స్పష్టంచేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకటరెడ్డి అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు.అయితే, తెరవెనుక ఉండి అన్నీ తానై వేల కోట్లు కొల్లగొట్టిన ఆ ఘనాపాఠి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని షర్మిల వివరించారు"ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుతిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు%ా నిబంధనలను బేఖాతరు చేసి వారు అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారు. ఎన్జీటీ నిబంధనలను సైతం తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ స్కాంపై ఏసీబీతో విచారణతో పాటు, సమగ్ర దర్యాప్తు జరిపించాలి. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరులపై దోపిడీపై సీబీఐ విచారణ కోరండి" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# స్వర్ణాంధ్ర సాధనకు సూచనలు ఆహ్వానం

ప్రజా గొంతుక డెస్క్



స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలనుపంపవచ్చన్నారు. ఇలా చేసిన అనంతరం అభినందనలను ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు. 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ ఏ2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు. ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటూ సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మించుకుందామన్నారు.

# జగన్ పూటకో మాట..

ప్రజా గొంతుక డెస్క్



పూటకో మాట జగన్కు బాగా అలవాటుగా మారిందని ఏపీ హెూంమంత్రి అనిత విమర్శించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్ధాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేశారా? ఆయన్ను రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదే? తిరుమల వెళ్లేందుకు జగన్కు ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేసుకున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్లు రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్.. ఏరోజైనా తిరుమల లడ్డూ తిన్నారా? ఆయనకు ప్రసాదం ఇస్తే టిష్యూ పేపర్ లో చుట్టి పక్కన పెట్టేస్తారు. అక్షింతలు వేస్తే దులుపేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడుతున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే.. ఆ పదమే సిగ్గుపడుతుంది. శుక్రవారం జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేశామా? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారు" అని అనిత తెలిపారు.

# మెగాస్టార్ చిరంజీవికి తాజాగా మరో అవార్డ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మెగాస్టార్ చిరంజీవి తాజాగా మరో అవార్డు దక్కించుకున్నారు.అబుదాబిలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఐఎఫ్ఎ) అవార్డ్స్ 2024 వేడుకల్లో చిరు 'ఔట్ స్టాండింగ్ అచీవ్ మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు హీరోలు వెంకటేశ్, బాలకృష్ణ,యువ హీరోలు దగ్గుపాటి రాణా,సుశాంత్,ఇతర నటీనటులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెగాస్టార్ను రాణా,బాలకృష్ణ అభినందించారు.అలాగే బాలయ్యకు 'గోల్డెన్ లెగసీ' అవార్డు దక్కింది. ఇక హీరోయిన్ సమంత 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్నారు. నానికి ఉత్తమ నటుడు అవార్డు దక్కగా,'మిశెట్టి మిస్టర్ పోలిశెట్టి' చిత్రానికి ఉత్తమ సినిమాటోగ్రఫీ పురస్కారం వరించింది. ఇక ఇటీవలే చిరంజీవి ప్రతిష్ఠాత్మక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. 46 ఏళ్ల తన సినీ జీవితంలో 156 చిత్రాలు, 537 పాటలు, 24వేల డ్యాన్స్ స్టెప్పులతో ప్రేక్షకులను అలరించినందుకు చిరు ఈ రికార్డు దక్కించుకున్నారు.ఇప్పుడు ఐఐఎఫ్ఎ అవార్డ్స్ 2024లో మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కడం అభిమానులు హర్షిస్తున్నారు.

# తీన్మార్ మల్లన్ననికలిసిన నల్గొండ జిల్లా బీసీ నాయకులు




**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :సెప్టెంబర్ 28:షేక్ షాకీర్ :నల్లగొండ జిల్లా**

పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని శనివారం నల్గొండ బీసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.బీసీ సామాజిక వర్గ ప్రజల ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై గంటపాటు చర్చించడం జరిగింది.నన్ను గెలిపించిన ఎస్సి, ఎస్టి, బీసీ సామాజిక వర్గాల కోసం చివరి శ్వాస ఉన్నంత వరకు పని చేస్తానని మల్లన్న వారితో తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఎన్సిఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు,మున్నూరు కాపు సంఘం నాయకులు భువనగిరి కిషన్, గౌడ సంఘం జిల్లా నాయకులు మాద లింగస్వామి, మున్నూరు కాపు సంఘం గుర్రంపోడు మండల అధ్యక్షులు నామాల సురేందర్, తెలంగాణ విద్యావంతుల వేదిక మండల కన్వీనర్ కొత్త నాగరాజు, శివరాజ్ తదతరులు పాల్గొన్నారు.

# లడ్డు వివాదం.దూకుడు పెంచిన సిట్



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

లడ్డు వివాదం.దూకుడు పెంచిన సిట్ తిరుమలలో విచారణ తిరుమల లడ్డూ వివాదంపై విచారణకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.అయితే సిట్ బృందం ప్రస్తుతం దూకుడు పెంచింది.తిరుమలలో శనివారం విచారణ చేపట్టనుంది. ఇందులో భాగంగా తొలత ఏఆర్ డెయిరీ సంస్థపై నమోదు చేసిన కేసును విచారించనుంది. ఇప్పటికే ఏపీ డీజీపీ తిరుమలరావుతో సిట్ టీమ్ సమావేశమై చర్చించింది. త్వరగా విచారణ పూర్తి చేసి సీఎం చంద్రబాబుకు నివేదిక అందించనుంది.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలి




**4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:సెప్టెంబర్: 28: షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా**

కలెక్టరేట్ ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ

తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ క్యాజువల్ టెంపరరీ డైలీ వేజ్ అప్రెంటిస్ హౌమ్ బేస్డ్, వివిధ స్కీముల్లో, ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కార్మికులకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శనివారం సిఐటియు జాతీయ కమిటీ పిలుపుమేరకు నల్గొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంపద సృష్టిస్తున్న కార్మికులకు, అనేక సేవలందిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నాయని విమర్శించారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం 26 వేల వేతన ఇవ్వాలని ఉన్న అనేక రంగాలలో కార్మికులకు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన ప్రభుత్వాలు మొద్దు నిద్ర పోతున్నాయని విమర్శించారు. కార్మికులకు డైలీ వేజ్ పార్ట్ టైం ఫుల్ టైం టెంపరరీ వంటి ముద్దు ముద్దు పేర్లతో కార్మికుల శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తున్నాయని అన్నారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పర్మినెంట్ కు నోచుకోవడం లేదని కనీసం ఉద్యోగ భద్రత కూడా ఎండమావిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.చట్టబద్ధంగా కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ బోనస్ గ్రాడ్యుటి ఇవ్వాలని చట్టాలు ఉన్న ప్రభుత్వాలు యజమానులు కలిసి అమలు చేయకుండా కార్మికులను దోపిడి చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాల రాసిందని లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పర్మినెంట్ కనీస వేతనం, ఉద్యోగ భద్రత సమాన పనికి సమాన వేతనం పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాల కోసం ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ ధర్నాకు జిల్లాలి నుండి అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ధర్నా అనంతరం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్రకు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ,ఎస్ సైదాచారి, వరికుప్పల ముత్యాలు, బొంగరాల మల్లయ్య వివిధ యూనియన్ల నాయకులు పల్లె నగేష్, ఆర్ శ్రీనివాస్ అరుణ పెద్దమ్మ మేకల స్వామి మాంద్ర శ్రీనివాస్, చింత సైదులు తదితరులు పాల్గొన్నారు

# బాపుబాటలో,సత్యశోధన పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన...



**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.**

**ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.**

జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్,రెడ్డిచేతుల మీదుగా గాంధీగ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్టఆధ్వర్యంలోబాపుబాటలో...సత్యశోధనపాదయాత్రపోస్టర్, ను ఆవిష్కరించడంజరిగింది.విశ్రాంతిజిల్లావిద్యాధికారి డాక్టర్ విజయకుమార్ పండిత పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులుడాక్టర్,ఎంఎన్ విజయ్ కుమార్, లుమాట్లాడుతూ,ఉమ్మడిమహబూబ్,నగర్,జిల్లాలోఅక్టోబర్.02.2024 నుండి జనవరి12.2025 వరకు(100రోజులు)1000,కీలోమీటర్ల,మేరానిర్వహించబోయేపాదయాత్రషెడ్యూలును మరియు పాదయాత్రముఖ్యఉద్దేశాలనువారుమీడియాకు తెలియజేశారు.చేనేతవస్త్రాలనుప్రోత్సహించాలనీ,మద్యం,మత్తు మందు వాడకాలను నివారించాలని, స్వదేశీ వైద్యం(ఆయుర్వేదం)ఆదరించాలని, సేంద్రియ వ్యవసాయాన్నిఅభివృద్ధి చేయాలని,యోగ పౌష్టికాహారం,సంపూర్ణ ఆరోగ్యంవైపుసమాజాన్నితీర్చిదిద్దాలని,ఇలాంటివి మరెన్నో అంశాలపై ప్రజల్లోమార్పుతెచ్చుటకు కొరకు పాదయాత్రను నిర్వహిస్తున్నామనిడాక్టర్ విజయకుమార్,డాక్టర్ ఎం ఎం విజయకుమార్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డంకృష్ణారెడ్డి,వైస్ చైర్మన్,బాబర్,గట్టుమాజీఎంపీపీవిజయ్,కౌన్సిలర్స్ మురళి, కృష్ణ, సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్,డైరెక్టర్ఆంజనేయులు, నాయకులు గోవిందు, రాఘవేంద్ర రెడ్డి, కురుమన్న వంట భాస్కర్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ




**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్ రోడ్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ విశిష్ట మహిళ పురస్కార గ్రహీత, తెలంగాణ ప్రభుత్వం రాజకీయ విద్యాశాఖ ఉత్తమ పాఠ్యపుస్తక రచయిత, కీర్తిరత్న, కీర్తి పురస్కార గ్రహీతడాక్టర్ బందారు సుజాత శేఖర్ స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. . అదే విధంగా తెలంగాణ గీత రచయిత అందె శ్రీ అట్టి కార్యక్రమానికి రావడం జరిగినది.. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారిని ఆలింగనం చేసుకుని వారితో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు..ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ అధ్యక్షులు పల్లె శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హై స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల యేసు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్యు 50 వసంతంల పోస్టర్స్ ఆవిష్కరణ




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏర్పడి అక్టోబర్ 12,13-2024 తేదీలతో 50 వసంతాల పూర్తి చేసుకోబోతున్నాది.ఈ సందర్భంగా గోడపత్రికలను గుండాల మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల నందు పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమ నాయకుల మరియు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట యోధుడు చేగువేరా స్ఫూర్తితో 1974లో ఏర్పడిన విద్యార్థి సంఘం.గత 50 సంవత్సరాలు గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదలుకొని నేటి రెండు తెలుగు రాష్ట్రాలలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల చేతుల్లో తిరుగుబాటు శక్తిగా నిలిచింది. సమాజంలో ఎంతో మంది ప్రగతిశీల వాదులను తయారు చేసింది విద్యా కాషాయీకరణ, ప్రైవేటు, కార్పొరేటికరణలను వ్యతిరేకిస్తూ నాణ్యమైన విద్య, అందరికీ సమానమైన విద్య కై పోరాటాలను కొనసాగిస్తుంది. ఈ తరుణంలో 50 వసంతలు పూర్తి చేసుకుంటున్నా సందర్భంగా జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలో సదస్సులు సమావేశాలను నిర్వహించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం నాయకులు రామకృష్ణ.అఖిల.దీపిక.వివేక్.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# యూనిట్ లక్ష్యాలను సాధించిన "రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం"




లక్ష్యం సాధించిన సందర్భంగా సుమారు 100 మందితో సమావేశం ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అరవింద్ కుమార్

**వరంగల్, సెప్టెంబర్ 28 (ప్రజా గొంతుక):**

గ్రేటర్ వరంగల్ నగరం 3వ డివిజన్లో తెలంగాణ రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అరవింద్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. యూనిట్తో మాట్లాడి లక్ష్యాలను సాధించుకునేందుకు అందరూ.. ఐక్యంగా ఉండి లక్ష్యం సాధించినందుకు కమిటీ సభ్యులందరినీ అరవింద్ కుమార్ అభినందించారు. అనంతరం నిరంజన్ సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సభ్యులు జన్ను ఏలియా, లక్ష్మణ్, రాజు, సదానందం, చక్రపాణి, ప్రసాద్, సుమారు 100 మంది హాజరయ్యారు.

# దశదిన కార్యక్రమానికి హాజరైన

# యాదవ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :సెప్టెంబర్ 28: షేక్ షాకీర్: మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వేములపల్లి కి చెందిన జడ సోమలింగం యాదవ్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన మిర్యాలగూడ డివిజన్ యాదవ్ సంగం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళి యాదవ్ అధ్యక్షుడు చింతల చెరువు లింగయ్య యాదవ్, గౌరవ సలహాదారు కేపి రాజుగారు, సలహాదారు గుండె బోయిన నాగేశ్వరావు యాదవ్,, సీనియర్ యాదవ్ నాయకుడు బోర మారయ్య,,బీసీ జేఏసీ కో కన్వీనర్ దాశరాజు జయరాజు, బీసీ నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ కి జన్మ దిన

## శుభాకాంక్షలు తెలియజేసిన బి సి సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 28: షేక్ షాకీర్:మిర్యాలగూడ:నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వాస్తవ్యులు మనసున్న మహారాజు, ఆప్త మిత్రుడు,ఈరోజు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, భార్గవ్ జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, కోకన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, మరియు28 వ వార్డ్ కౌన్సిలర్ ఖాదర్,41 వార్డ్ కౌన్సిలర్ సత్యం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉమ్మడి నల్లగొండ మాజీ డిసిఎంఎస్ చైర్మన్

## వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

భారీ కేక్ కటింగ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ వట్టే గణేష్,ఇమాంపేట మాజీ ఉపసర్పంచ్ కుంభం వెంకన్న సుజాతల ఆధ్వర్యంలోకొత్త బస్టాండ్ వద్ద అన్నదానం వితరణ




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్ వద్ద అభిమానుల ఆధ్వర్యంలో శనివారం భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద వట్టే గణేష్, ఇమాంపేట మాజీ ఉపసర్పంచ్ కుంభ వెంకన్న సుజాతల ఆధ్వర్యంలో అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనసున్న మారాజు వట్టే జానయ్య యాదవ్ అని రాబోయే కాలంలో మరిన్ని పదవులు పొందాలని, భగవంతుడు ఆయుర్ ఆరోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నే పర్తి రాజేష్, మాజీ కౌన్సిలర్ కుంభం నాగరాజు, పిల్లలమర్రి దేవాలయం మాజీ చైర్మన్ వల్లాల సైదులు, పాతర్లపాడు మాజీ సర్పంచ్ మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ముక్కాల సుమన్, ఆవుల అంజయ్య యాదవ్, మీర్ అక్బర్, సూపర్ సైదులు, వెంకటేష్ గౌడ్, బొల్లె సైదులు, మామిడి శోభన్, చింతకాయల జానయ్య,లింగాల సైదులు, మంద లింగరాజు, వట్టే లింగరాజు, కోటేష్, వల్లాల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్117వ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: సెప్టెంబర్ 28: షేక్ షాకీర్: మిర్యాలగూడ :నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో నేతాజీ హై స్కూల్ లో భగత్ సింగ్117వ జయంతి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో అమరుడైనాడు, స్వాతంత్ర సమరయోధుడు, భగత్ సింగ్ ఇలాంటి మహానుభావులు జీవిత చరిత్రలు చదవాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజు జయరాజు మరోకోకన్వీనర్ చేగొండి మురళి యాదవ్, పాల్గొన్నారు, ఉపాధ్యాయులు భీమ్లా నాయక్, నూరి, అలివేలు, సునీత, కళ్యాణి, జబీన్, నందిని, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే

# నమ్మకం, పోలీసులు కల్పించాలి



రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులు పరిశీలించిన రామగుండం సిపి ఎం శ్రీనివాసులు ఐపీఎస్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణ పూర్ పోలీస్ స్టేషన్ను శనివారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ ల వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, మిస్సింగ్ క్రైమ్ కేసులలో ఆధారాలు సేకరణ, ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఓపి ప్రకారం విచారణ, ఆధారాలను, సాక్ష్యాలను సేకరించడం ప్రధానమైన సాక్షులతో వెంటనే మాట్లాడి వివరాలు సేకరించాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, రాబోయే పండుగల సమయంలో బందోబస్తు ఏర్పాటు, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి. మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి , ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు

# బ్రిటీషర్ల వెన్నుల్లో ఒణుకు పుట్టించిన వీర

# కిషోరం "షహీద్ సర్దార్ భగత్ సింగ్"

ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు
భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి
ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ళ శరత్
వరంగల్, సెప్టెంబర్ 28 (ప్రజా గొంతుక):



దేశం కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా ఉరికంబమెక్కిన విప్లవ ధృవతార షహీద్ సర్దార్ భగత్ సింగ్ అని, ఆయన పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ళ శరత్ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ శివ నగర్ లోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 177వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదళ్ళ శరత్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ పోరాటాలకు నిలువెత్తు నిదర్శనమని, స్వాతంత్ర్య పోరాటంలో యువ రక్తంతో దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన త్యాగశీలి. నేటి యువతకు ఆదర్శప్రాయుడే కాకుండా రోల్ మోడలని , ఇటువంటి విప్లవనేత జయంతిని పురస్కరించుకుని పాలకుల వినాశకర విధానాలపై గళం విప్పేందుకు విద్యార్థి, యువత నడుం బిగించాలని అన్నారు. సువిశాల భారతదేశంలో 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ రాష్ట్రం రాయల్‌పూర్ జిల్లా బంగా ప్రాంతంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఈ యువకిశోరం భగత్‌సింగ్ అని, తన 13వ ఏటనే దేశ స్వాతంత్ర్యోద్యమానికి ప్రభావితుడయ్యాడని, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో స్వాతంత్ర్య పోరాటానికే వన్నెతెచ్చి దేశాన్ని ఉత్తేజింపజేయడమే గాక బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, బ్రిటీష్‌వారు దిగుమతి చేసిన దుస్తులను తగలబెట్టి స్వాతంత్ర్యోద్యమంలోనే యువ విప్లవోద్యమానికి తెరలేపారు. 1929లో బ్రిటీష్ అసెంబ్లీలో పొగబాంబు విసిరిన సంఘటనలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేశ్‌లు బ్రిటీష్ పాలకులనే గడగడలాడించారని, ఈ పోరాటంలో విప్లవం వర్ధిల్లాలి, శ్రామికవర్గం వర్ధిల్లాలి, సామ్రాజ్యవాదం నశించాలి, సోషలిజం వర్ధిల్లాలనే ఉత్తేజింపజేసే నినాదాలను కూడా రూపొందించారని, ఎవర్నో హతమార్చేందుకు ఈ చర్యకు మేము ఉపక్రమించలేదు. ప్రజాగ్రహాన్ని చెవికెక్కించుకోలేని బ్రిటీష్ ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకే అని కూడా హింస పట్ల తన వైఖరిని భగత్‌సింగ్ వెలిబుచ్చారని కొనియాడారు. తనకు ఉరి ఖాయమని తెలిసినా ఎక్కడా అధైర్యపడకుండా నిత్యం జైల్లో సైతం అనేక గ్రంథాలను అధ్యయనం చేశారని, అనేక వ్యాసాలను తన డైరీల్లో పొందు పర్చారని గుర్తు చేశారు. లాహోర్ జైలులో 114రోజులు దీక్ష చేసి ఖైదీల డిమాండ్లను పరిష్కరించి రాజకీయ ఖైదీగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ప్రపంచానికి సోషలిజమే మార్గమనే సిద్ధాంతాన్ని చెప్పిన మహోన్నత వ్యక్తులైన మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ సిద్ధాంతాన్ని వంటబట్టించుకొని, ఆ ముద్రే తన తుదకంటూ ఉండాలనే కృతనిశ్చయంతో "మార్క్సిస్టు"గా ప్రకటించుకున్నారు. మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా నిలిచిన భగత్‌సింగ్ "నేను ఎందుకు నాస్తికుడినయ్యాను!" అనే దానిపై ఒక స్పష్టమైన వైఖరిని ప్రదర్శించారని, 23 ఏళ్ల వయస్సుకే 1931 మార్చి 23న దేశం కోసం ఉరికొయ్యలు, చెరసాలలు లెక్కచేయకుండా దేశం కోసం ఉరికంబమెక్కి ప్రాణాలర్పించి చరిత్రలో నిలిచిపోయి దేశానికే ఆదర్శప్రాయుడయ్యాడని తెలిపారు. ఆయన మరణం వృథా కాలేదు. అనంతరం ఎందరో యువకిశోరాలు స్వాతంత్ర్య పోరాటంలోకి వచ్చి ఉద్యమించారని అన్నారు. భగత్‌సింగ్ వంటి మహోన్నత ఆదర్శప్రాయుని స్ఫూర్తిని నేటి యువత స్మరించుకుంటేనే చాలదని, ఆ స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి, నాయకులు అభిరామ్, రాకేష్, ప్రశాంత్, పరమేష్, రాకేష్, మహేష్, ఆఫీస్ ఇన్చార్జి వెంకటాద్రి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం వికటించి బాలింత మృతి



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్రావణి ( 21) నిండు నెలల గర్భిణీ. నెలలు నిండటంతో సత్తుపల్లి పాత సెంటర్ నందు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు.అయితే ఆమెకు గురువారం రాత్రి ఆసుపత్రి వైద్యురాలు ఆపరేషన్ చేయడంతో ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ఆపరేషన్ వికటించినట్టు తెలియడంతో తీవ్ర రక్తస్రావమై అప్పటికే శ్రావణి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది.దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు.ఈ మేరకు శుక్రవారం నగరానికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. దీంతో బంధువులు ఆమె మృతదేహాన్ని సత్తుపల్లికి తీసుకొచ్చి.ఆసుపత్రి ఎదుట ఉంచి ఆందోళనకు దిగారు. ఆస్పత్రి నిర్వాహకులు శ్రావణి బంధువుల మధ్య రాజీ కుదిర్చేందుకు కొందరు వైద్యులు, రాజకీయ ప్రముఖులు రాజీ కుదిరిచినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక రాజీ కుదరటంతో బంధువులు మృతదేహాన్ని తీసుకొని వారి గ్రామానికి తరలి వెళ్లినట్లు తెలుస్తోంది.నిండు ప్రాణం ఖరీదు 5 లక్షలు వెలకట్టిన వైద్యులు.ఆపరేషన్ వికటించి తీవ్ర రక్తస్రావం కావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించి హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిన శ్రావణి ప్రాణానికి,అలాగే గతంలో ప్లేట్‌లేట్స్ తక్కువయ్యాయని ఆసుపత్రిలో చేరిన విద్యార్థి సన తబూసం(15) ప్రాణానికి.ఇలా ఇద్దరు ప్రాణాలకి చెరో రూ.5 లక్షల రూపాయలు వెలకట్టి వైద్యులు, రాజకీయ ప్రముఖులు కొందరు రాజీ కుదర్చడం పై సర్వత్ర చర్చలు కొనసాగుతున్నాయి.

# జీవో 317 నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు

## న్యాయం చేయాలి : తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం.



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 28:**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఘనపూర్ శాఖ ఆధ్వర్యంలో కూచన్ పల్లి,తోగుట,ఘనపూర్, బూరుగుపల్లి, రాజీ పేట్ పాఠశాలల లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం మాట్లాడుతూ జీవో 317 ద్వారా నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, ఉపాధ్యాయులను హేతుబద్ధీకరణ పేరుతోని ఇబ్బందులు పెట్టరాదని, రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు చేయాలని , పాఠశాలల లో మౌలిక వసతులు కల్పించాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో తపస్ హవెలి ఘనపూర్ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు అశోక్, జిల్లా బాధ్యులు రవిబాబు, రాజేశ్వర్, వినోద్, రమేష్, శ్రీనివాస్ తపస్ మండల బాధ్యులు బిక్షపతి,తిరుపతి, అనిల్,పరంకుశం, సురేందర్, నర్సింలు రవి, క్రిష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకత వెలికి తీసేందుకు బలమేలా.




**ఐసీడీఎస్ మండల సూపర్వైజర్ సంతోష. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 28:**

మెదక్ జిల్లా. శివంపేట మండలం,బాలలలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు బాలమేలా నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ శివ్వంపేట మండలం సూపర్వైజర్ సంతోష తెలిపారు. శనివారం మండల కేంద్రమైన శివ్వంపేట అంగన్వాడి కేంద్రంలో బాలమేల నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సంతోష మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పడం జరుగుతుందన్నారు. వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం పిల్లలచే కథలు పాటలు పిల్లలు చేసిన కార్యక్రమాలను చూసి తల్లిదండ్రులు ఆనందించారు.దీంతోపాటు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు బాలింతలు పిల్లలకు పోషకాహారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి సేవలను లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి,నవీన పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణాలు నిలపండి. కలెక్టర్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి (కరుణాకర్ )సెప్టెంబర్.. 28 24.




రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడండి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిభిరం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించాలని, అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆరోగ్యవంతంగా ఉన్న వారు రక్తాన్ని దానం చేయవచ్చని, రక్తం దానం చేయడం ద్వారా మరొకరి ప్రాణం కాపాడగలిగిన వారమవుతామనీ తెలిపారు. డి.ఆర్. డి. ఎ. ఆధ్వర్యంలో 35 మంది నుండి రక్తాన్ని సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సి. పి. ఒ. రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రేబిస్ వ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన

## ఉండాలి. జిల్లా కలెక్టర్. ఆశిష్ సంఘ్వాన్.



**ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి (కరుణాకర్ ) సెప్టెంబర్ 28.24**

రేబిస్ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ రెబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేబిస్ ప్రాణాంతక వ్యాధి అని అన్నారు. కుక్క కాటుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కుక్క కరచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాల నీ, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి అన్నారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలి తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు, యువతకు, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, సి. పి. ఒ. రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నరు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 21 వ వార్డు కౌన్సిలర్ పార్వతి విజయ

కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ 21 వ వార్డు టిఆర్ఎస్ కౌన్సిలర్ పార్వతీ విజయ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నివాసం లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించినారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ కార్యదర్శి రఘునాథరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య,అబ్దుల్ అజీజ్, సంగ రవి తదితరులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐ.టి లో సీటు సాదించేలా విద్య బోధన

## చేయాలి. కలెక్టర్. ఆశిష్ సంఘ్వాన్.



**ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి (కరుణాకర్ ). సెప్టెంబర్ 28.24.**

పత్రిక ప్రకటన శనివారం – తేది 28-9-2024ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించే దిశగా విద్యార్థులకు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున బిక్నూర్ కే.జి.బి.వి. పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన, వసతి సౌకర్యాలు, విద్యా బోధన తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేక అధికారిణి హరిప్రియ ను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, స్టోర్ రూం లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఎప్పటికప్పుడు సరుకులను పరిశీలించాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మంచిగా చదువుకొని ఉన్నత చదువులకు వెళ్లి ఉన్నత స్థానాలను సంపాదించాలని అన్నారు. డిజిటల్ తరగతులను అభ్యసించాలని ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్ పొందేవిధంగా మంచి ర్యాంకులు సంపాదించాలని అన్నారు. హాజరు రిజిస్టర్ లో టీచర్లు, మిగతా స్టాఫ్, ఆరోగ్య సిబ్బంది, వంట్ సిబ్బంది ప్రతి రోజూ సంతకాలు చేయాలనీ, స్పెషల్ ఆఫీసర్ రిజిస్టర్ లను పరిశీలించాలని అన్నారు. క్యాంపస్ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ట్రిపుల్ ఐటీ లో అడ్మిషన్ కోసం ఇప్పటి నుండే ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా పరిషత్ సి.ఈ. ఒ.చందర్ నాయక్, పంచాయతీ రాజ్ ఈ ఈ దుర్గ ప్రసాద్, డిప్యూటీ ఈ ఈ స్వామి దాస్, జిల్లా పశు సంవర్ధక అధికారి రాజేశ్వర్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# మన తప్పు మనము తెలుసుకొని జీవించాలి



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతి నిధి అనుముల మండలం**

ప్రభువైన యేసును చూడండి ఆయన ఎప్పుడైనా కానీ ఎవరివైపు తన వేలెత్తి చూపించలేదు. ఇతరులు చేసిన పాపము నిమిత్తం నిందను తానే స్వీకరించాడు. ఏదో ఒకరి కోసమో ఇద్దరి కోసమో కాదు ఈ భూమి మీద ఉన్న మనుష్యులందరి నిమిత్తం ఆయన నిందను అనుభవించాడు. కానీ, నిజానికి అవి ఆయనచేసిన పాపములు కాదు తాను నేరం చేయకపోయినా ఇతరుల నేరములను అంగీకరించడమే కలువరి సిలువ యొక్క ఆత్మ మనం ఒకసారి ఇలాంటి ఆత్మను పొందినట్లైతే మన కుటుంబములు ఆనంద నిలయముల వలే ఉంటాయి.ఎవరిని తీర్పు తీర్చుకొనుట అనే సందేశము తో ఒక కుటుంబం లోని భార్య, భర్త పట్టబడినప్పుడు పైన చెప్పిన విధం గా జరుగుతుంది.తీర్పు దేవుని ఇంటియొద్ద ఆరంభమగు కాలము వచ్చి యున్నది ( 1 పేతురు 4:17 ) అని మనం చదువుతాము.మీ గృహము ను దేవుని గృహము గా ఎలా మార్చుకోవచ్చో ఈ వచనం ఎంతో స్పష్టం గా తెలియజేస్తుంది.నిన్ను నీవు తీర్పు తీర్చుకుంటూ , ఇతరుల వైపు వేలెత్తి చూపనట్లైతే ఖచ్చితంగా మీ గృహము దేవుని గృహము గా మారుతుంది.అవును, నీవు ఆదాము వలే వేలెత్తి చూపకుండా ఈ విధం గా చెప్పినట్లైతే " ప్రభువా, ఈ పరిస్థితిలో ఖచ్చితముగా నా తప్పు కూడా ఉంది. ఎందుకంటే, నేను దేవుణ్ణి కాదు! నేను ఇంకా, ప్రభువైన యేసు క్రీస్తు వలే మారలేదు. 99% శాతం నా భాగస్వామి తప్పు ఉంది. 1% నా తప్పు ఉంది. ఆ 1% తప్పును తెలుసుకోవడానికి నాకు సహాయం చేయండి ఎవరైతే ఆ 1% తప్పును తెలుసుకోవడానికి తమను తాము తీర్పు తీర్చుకుంటారో వారు దేవుని ఎదుట నిలబడి జీవిస్తారు.ఆహా అప్పుడు ఖచ్చితంగా ఆ గృహము దేవుని గృహముగా మారుతుంది ప్రార్ధన:పరలోకపు తండ్రీ ఎప్పుడూ ఇతరులలోని తప్పులను కనుగొనే మా జీవితములను మార్చండి. ఇప్పటి నుండి మాలోని తప్పులను కనుగొని జీవించడానికి సహాయం చేయండిబీ మా గృహమును దైవిక గృహముగా మార్చండిబీ ప్రభువైన యేసు క్రీస్తు నామం లో ప్రార్థిస్తున్నాం తండ్రీ , ఆమేన్.రచయిత జాక్ పూనెన్

# కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులకు "ఉద్యోగ భద్రత కల్పించాలి"

**కార్మిక చట్టాలు అమలు చేయాలి కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి సీఐటీయూ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ ధర్న వరంగల్ సెప్టెంబర్ 28 (ప్రజా గొంతుక):**



శనివారం సెప్టెంబర్ 28న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులకు పని భద్రత కల్పించాలని,కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి సిఐటియు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు, మరియు ఇతర ప్రభుత్వ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న నాన్ పర్మినెంట్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు పని భద్రత కల్పించి, 26వేల కనీస వేతనం అమలు చేయాలని, ఈ విషయంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ.. కార్మికుల జీవితాలతో ఆటలాడుతూ.. కార్పొరేట్ శక్తులకు యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ.. కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని టి ఉప్పలయ్య తీవ్రంగా విమర్శించారు. అదే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, యాజమాన్యాలకు ఊడిగం చేసే విధంగా, బానిసల్లాగా మారుస్తూ.. 4 లేబర్ కోడ్లను తెచ్చి, ఇక కార్మికులు 12 గంటలు పని చేసే విధంగా, లేబర్ కోడ్ల అమలుకు రూల్స్ రూపొందిస్తున్నారని టి ఉప్పలయ్య విమర్శించారు.గత పది సంవత్సరాల పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన కార్మిక వ్యతిరేక విధానాల వల్లనే కార్మికులు ఓటు అనే ఆయుధం ద్వారా కేంద్ర బిజెపికి తగిన బుద్ధి చెప్పి, 63 ఎంపీ సీట్లల్లో ఓడించినప్పటికీ వారికి బుద్ధి రాలేదని, రాష్ట్రంలో బిఆర్టియు టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను ఏ మాత్రం పట్టించుకోకపోవడం వల్ల ఆ పార్టీకి కోలుకోలేని విధంగా ప్రజలు కార్మికులు బుద్ధి చెప్పారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాల లాగా కాకుండా ప్రజలకు కార్మికులకు మంచి చేస్తదని కార్మికులు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, మర్చిపోవద్దని కార్మికుల సమస్యలను పరిష్కరించి, కార్మికులు, ప్రజల ఆదరణ పొందాలని, లేనట్లయితే గత ప్రభుత్వాలకు పట్టిన గతి ఈ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని, గుర్తించి మునిసిపల్ మరియు ఇతర ప్రభుత్వ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ నాన్ పర్మినెంట్ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, కార్మిక చట్టాలను, సమాన పనికి సమాన వేతనాలను అమలు చేయాలని టి ఉప్పలయ్య ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు యాస బాబు, సీఐటీయూ నాయకులు మాతంగి నవనీత, కాజీపేట మండల అధ్యక్ష కార్యదర్శులు రెంటాల కోటి, ఎర్ర నరేష్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు కార్యదర్శి రేణిగుంట్ల సురేష్, నాగరాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, మారపాక అనిల్, ఇమ్మడి సాగర్, జవాన్లు సుధాకర్ రెడ్డి, సతీష్, మౌనిక, శ్రీనివాసు, కరుణ, మంద సువర్ణ, మంద చిన్ని, రోహిత్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కార్మికుల డిమాండ్లతో కూడిన మెమోరాండం జిల్లా జాయింట్ కలెక్టర్ కి అందజేయడం జరిగింది.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం**



ముజాహిద్పూర్ ఆదర్శ పాఠశాలలో గత 12 సంవత్సరాలు సుదీర్ఘంగా విద్యా బోధనలు అందించిన ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మరియు వారి సహచర ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో వారికీ ఘనంగా వీడ్కోలు పలుకిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగరీత్యా బదిలీ అనేది సహజం అన్నారు. ఇప్పుడు భాగ్యలక్ష్మి స్థానంలో ప్రిన్సిపల్ గా జ్యోతి హెప్సిబా మరియు వారి సహచర బృందంకు వెల్కమ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణారెడ్డి,పాఠశాల శ్రేయోభిలాషి కండక్టర్ చంద్రయ్య, వెంకటేష్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ క్రైస్తవుల సమాధుల తోటకు డెబ్బై లక్షలతో ప్రహరీ గోడ పనులు వేగవంతం

**రాష్ట్ర మంత్రి కెప్టెన్ తెలంగాణ యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపిన హుజూర్నగర్ పాస్టర్స్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



స్థానిక హుజూర్నగర్ పట్టణ కేంద్రం నందు ఇండిపెండెంట్ పాస్టర్స్, క్రైస్తవులు పలువురు క్రైస్తవుల సమాధుల తోట పనులను పరిశీలించి తెలంగాణా రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హుజూర్నగర్ పాస్టర్స్ పెలోషిఫ్ మాజీ చైర్మన్ రెవ. డా. మీసా దేవసహాయం, హుజూర్నగర్ నియోజకవర్గ చైర్మన్ పాస్టర్స్ రెవ. తలకప్పల సుధాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. డా. జి డేవిడ్ రాజు లు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలనుండి క్రైస్తవులకు సమాధుల తోట లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ గత ఎలక్షన్స్ కు ముందు క్రైస్తవ నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టి కీ ఎలక్షన్స్ ముందు తీసుకెళ్లగా నేను గెలిచిన వెంటనే క్రైస్తవుల సమస్యలు పరిష్కరిస్తానని మాట ఇచ్చి గెలవగానే రూ.50 లక్షలు కేటాయించి సమాధుల తోట పనులు ప్రారంభించిన ఘనత మంత్రి కె దక్కిందని, అది మాత్రమే కాకా పనులు సాగిస్తుండగా డబ్బులు సరిపోకపోవడంతో మళ్ళీ రూ. 20 లక్షలు కేటాయించి క్రైస్తవుల అండగా నిలిచినా మంత్రి కీ హుజూర్నగర్ నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ మరియు క్రైస్తవులు కృతజ్ఞతలు తెలుపుతూ వారికీ రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ రెవ. అన్నేపాక రవికాంత్,పాస్టర్ కె.కృపానoద%శీ% నియోజకవర్గ ప్రెసిడెంట్ దేవదానం. నియోజకవర్గ సెక్రటరీ పి.ఆమోసు, నియోజకవర్గ కోశాధికారి పి .పీటర్ హానోకు, హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు పి.జాషువా,హుజూర్నగర్ మండల అధ్యక్షులు యస్.ప్రసాద్, పాస్టర్ జి. జాకబ్ తదితరులు పాల్గొన్నారు

## వయోవృద్ధుల హక్కులు మరియు పోషణ దినంపై అవగాహన వాకతాన్

**ప్రజా గొంతుక . కామారెడ్డి ప్రతినిధి (కరుణాకర్ )సెప్టెంబర్. 28.24.**



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంను పురస్కరించుకొని వారోత్సవాలలో భాగంగా ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాల్ ఆఫీసు నుండి కొత్త బస్టాండ్ వరకు ఈ రోజు వయోవృద్ధుల హక్కులు మరియు రోజు పోషణ రోజు పై అవగాహనా వాకతాన్ నిర్వహించడం జరిగింది. కామారెడ్డి.ఆర్. డి ఓ రంగనాథ్ రావు గారు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారభించారు.ఇట్టి కార్యక్రమంలో డి.డబ్లు.ఓ బావయ్య మాట్లాడుతూ సమాజంలో వృద్ధుల గౌరవం వారి శ్రేయస్సు కొరకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వయోవృద్ధుల సుధీర్గ ఆరోగ్యవంతమైన జీవితం కొరకు మంచి ఆహారపు అలవాట్లు, అదేవిదంగా శారీరక వ్యాయమ అలవాట్లు అవసరమని, నడక హృదయ ఆరోగ్యానికి, రక్త పోటును అదుపులో ఉండటానికి, ఒత్తిడి తగ్గించడానికి, మెదడు చురుకుదనంకి, మేలు చేస్తుందని తెలియజేయడం జరిగింది. వయోవృద్దులు ప్రతి రోజు తీసుకునే ఆహారంలో సమీకృత తృణదాన్యాలు, పీచు పదార్థాలు, మాంసకృతులు, ఖనిజాలతో కూడిన ఆహారం, తక్కువ కొవ్వును కలిగిన ఆహారం, తీసుకోవడం వలన మధుమోహం, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల జబ్బులు, జీర్నశయ సమస్యలు రాకుండా చేస్తాయని తెలియజేశాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికీ రాగి జావా, కమల పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిటిజెన్స్ ఫోరం అధ్యక్షుడు పున్నా రాజేశ్వర్ గారు,ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న గారు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సూపర్ వైజర్లు, అంగన్వాడి టీచర్స్ మరియు వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చౌటుప్పల్ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల్ పి ఏ సి ఎస్ సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ యొక్క సమావేశంలో సంఘ జమ కర్చులను ఆదాయవ్యయాలను, బ్యాలెన్స్ షీట్ సంఘ కార్యదర్శి చదివి వినిపించగా ఆమోదించినారు.అనంతరం ఈ క్రింది అంశాలను తీర్మానించారు.సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ క్రింది తీర్మానాలను సర్వసభ్య సమావేశం ముందు ఉంచారు. సంఘ సొంత నిధులచే సంఘ గోదాము పైన నూతనంగా రైతు శిక్షణ కేంద్రము మరియు ఆఫీస్ కార్యాలయాన్ని నిర్మించాలని ఎజెండా అంశం పెట్టగా సంఘ సభ్యులు ఇట్టి విషయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించినారు.చౌటుప్పల మండలంలో సిసిఐ ని ఏర్పాటు చేసి ప్రతి రైతులకు ప్రభుత్వ మద్దతు ధర ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం సన్న రకాల వడ్లకే కాకుండా దొడ్డు రకం వడ్లకు కూడా ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇవ్వాలి.సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అఖిలపక్షం కమిటీని ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేయాలని సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఇట్టి తీర్మానాలను సంఘ సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఉపాధ్యక్షులు చెన్నగొని అంజయ్య గౌడ్, డైరెక్టర్లు బోరం నర్సిరెడ్డి,గుండెబోయిన రూపమ్మ, దూర్క కృష్ణ,పబ్బతి వెంకటయ్య ,దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ ,దుబ్బాక శశిధర్ రెడ్డి పానుబోతు సూర, దౌడి బాలరాజు,మాజీ ఎంపిటిసి బూర్గు కృష్ణారెడ్డి,మాజీ పిఏ సిఎస్ చైర్మన్ సిహెచ్ సంజీవరెడ్డి ,మాజీ సర్పంచ్ కె రమేష్ గౌడ్, బి పాండు రెడ్డి, మాజీ డైరెక్టర్లు ఎస్ రామ్ రెడ్డి, పి నరసింహ ,బి అంజిరెడ్డి, కే యాదయ్య సభ్యులు డి మాధవరెడ్డి, జి మల్లయ్య, ఎం శీను ,ఏ అశోక్ ,జి వెంకటేశు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణంలో వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**మహిళ విటుడు అరెస్ట్**



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో శనివారం సంతోష్ నగర్, సాయి కుంట కాలనీలోని ఓ ఇంట్లో రహస్యంగా వ్యభిచార గృహాన్ని నిర్వహించుతున్నారని సమాచారంతో టాస్క్ ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ, సిబ్బంది తో కలసి దాడి చేసినారు పట్టణంలో ఇల్లు అద్దెకు తీసుకుని కొంతమంది వ్యక్తులు వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు అట్టి ఇంటిపై దాడి చేయగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఆర్గనైజర్ మహేందర్, ఓ మహిళ, విటుడు బోలెం శ్రీకాంత్ ను అదుపులోకి తీసుకోని వారిని మంచిర్యాల పోలీస్ స్టేషన్ కి తరలించినారు

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక
ఆదివారం 29 సెప్టెంబర్ 2024


# నూతన ఎంఈవో ను సన్మానించిన పసల విజయానంద్

వలిగొండ సెప్టెంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి



నూతన ఎంఈవో గా వలిగొండ మండలానికి విచ్చేసిన సందర్భంగా శనివారం నూతన ఎంఈవో సుంకోజు భాస్కర్ చారి కి పి ఆర్ టి యు టి ఎస్ యూనియన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పసల విజయానంద్ ఎంఈవో కు శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎదుగుతున్న కొద్దిగా బాధ్యతలు పెరుగుతాయని అంతేకాకుండా నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు అందుకుంటారని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలు పనిచేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోముల నాయక్ హనీఫ్ లింగయ్య ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారుడు క్రిస్టఫర్ కు దక్కిన అరుదైన గౌరవం



వలిగొండ సెప్టెంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ.మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు ఉద్యమకారుడిగా అరుదైన గౌరవం అందుకున్నారు ఈ సందర్భంగా శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రం అందుకున్నారు అనంతరం క్రిస్టఫర్ మాట్లాడుతూ ఈ అరుదైన గౌరవం అందుకోవడం చాలా సంతోషమని అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు

# భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు

వలిగొండ సెప్టెంబర్ 28
ప్రజా.గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో ఏ.ఐ వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య సాయి ని యాదగిరి ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మామిడికాయల నరేష్ సుదర్శన్ ఇన్సెంట్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ సెప్టెంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి



మండలంలోని చిత్తపురం గ్రామానికి చెందిన సర్వే కిరణ్ కుమార్. చింటూ. చిన్న వయసులోనే అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ జై భీమ్ యూత్ కమిటీ సభ్యులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు

# ఘనంగా ఓణీల వేడుక




ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్
ప్రతినిధి. మంద అశోక్

బోనకల్లు మండల కేంద్రంలో గల ఎస్ ఆర్ గార్డెన్ లో చెట్టి పోగు సామ్రాజ్యం విజయ్ కుమార్( లేటు)ల ముద్దుల మనవరాళ్ళు( దివ్య కూతుళ్లు ) సాజిత అమూల్య ల ఓణీల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివి బి 9 న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ టి, తిరుపతిరావు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోటపల్లి సైదులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలక నాగరాజు మండల ఎంఆర్పిఎస్ నాయకులు గద్దల రవీందర్ ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు మంద అశోక్ ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గ ( ఆర్ సి) స్టాఫ్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జానపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# సురమాంభ కంఠమహేశ్వర స్వామి కళ్యాణం బోనాల

## మహోత్సవ కరపత్రికలు ఆవిష్కరణ

ప్రజా గొంతుకున్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి గుడి వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 14 15 16 తేదీలలో సురమాంభ కంఠ మహేశ్వర స్వామి కళ్యాణం బోనాల మహోత్సవం నిర్వహించుటకు కరపత్రికలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం చాలా సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్నందున ఘనంగా ఏర్పాట్లు చేసి బోనాలు నిర్వహించాలని నిర్ణయించారు ఈ కరపత్రిక విడుదల కార్యక్రమంలో చింతకింది అంజయ్య గౌడ్ బత్తుల లక్ష్మీయ్యగౌడ్ ఓరుగంటి బోదయ్య గౌడ్ బత్తుల శ్రీశైలం గౌడ్ తోర్పునూరి వెంకటేశం గౌడ్ ఉడుగు శ్రీనివాస్ గౌడ్ బొంగు జంగయ్య గౌడ్ మునుకుట్ల సత్యనారాయణ గౌడ్ ఉడుగు మల్లేష్ గౌడ్ ఉప్కా గుల రమేష్ గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్ రాజాపేట అశోక్ గౌడ్ బోడిగె బాలకృష్ణ గౌడ్, తోర్పునూరు శ్రీను గౌడ్ వరకాల రవి గౌడ్ ఉస్కాగుల శ్రీశైలం గౌడ్ బొంగు రమేష్ గౌడ్ ఉడుగు ఇస్తారిగౌడ్ పాలకూర్ల స్వామి గౌడ్ మారుపాకల సైదులు గౌడ్ సందగల సతీష్ గౌడ్ పబ్బు వెంకటేష్ గౌడ్ తోర్పునూరి నరసింహ గౌడ్ పుష్కాగుల నాగరాజుగౌడ్ తోర్పునూరి చంద్రయ్య గౌడ్ చెరుకు సత్యనారాయణ గౌడ్ తోర్పునూరి శివప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు హర్షణీయం

జిల్లా ప్రదాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



లయన్స్ క్లబ్ సేవలు హర్షణీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్దన్ రెడ్డి అన్నారు. శనివారం నాడు జిల్లా కోర్టు నందు లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్, లయన్స్ క్లబ్ రీజనల్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాతలు పోతు రమేష్, మొరిశెట్టి లక్ష్మాది సహకారంతో జిల్లా కోర్టు నందు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహించిన సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చిన కక్షిదారులకు అన్నదానం చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రశాంతి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ డప్పు మల్లయ్య, అడ్వకేట్ ఫరీద్ బాయ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, పెండెం చంద్రశేఖర్,గండూరి ప్రకాష్, తెరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, పలువురు న్యావాదులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్ గారిని కలిసి వినతిపత్రం

## అందజేసిన విఆర్ఏ లు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 28:

గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఏ ల సర్దుబాటు కోసం ఇచ్చిన జిఓ 81 ,85,98 వలన ప్రమోషన్ పొంది 55 నుండి 61 వయస్సు మధ్య గల వృద్ధ విఆర్ఏ కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం లో దాదాపు గా 2500 దళిత కుటుంబలు రోడ్డున పడ్డాయ్ , తక్కువ సర్విస్ చేసి ,ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కొలిపోయి కుటుంబ పోషణ భారం అయ్యి తినడానికి తిండి లేక రోడ్డున పడ్డే పరిసితి ఏర్పడింది ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 600 మంది రిటర్మెంట్ అయ్యారు ఇంకా ఇతర సమస్యల తో కూడా బాధ పడుతున్నాం కావున మీరు మా యందు మానవీయ కోణంలో ఆలోచించి, మేము 100 ల సంవత్సరాలు గా గ్రామాల్లో చేస్తున్న వేట్టి చాకిరిని గుర్తించి గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయన్నీ ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వందృష్టి కి తీసుకవెళ్లి తక్కువ సర్విస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటర్మెంట్ అవుతు రోడ్డున పడుతున్న 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ విఆర్ఏ 2500 ల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చేసి మా దళిత కుటుంబలకు న్యాయం జరిగే విధంగా చూడాలి అని 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ విఆర్ఏ లు వినతిపత్రం అందజేశారు .

# విద్యార్థి దశనుండే ఉద్యమాల బాటబట్టిన శ్రీనివాస్ గౌడ్

వలిగొండ సెప్టెంబర్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రానికి చెందిన మారగోని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ జేఏసీలో కీలకపాత్ర పోషించి జైలు జీవితం గడిపిన చరిత్ర కలదు శ్రీనివాస్ గౌడ్ ఉద్యమకాల ఫోరంలో గత మూడు సంవత్సరాల నుండి మండల అధ్యక్ష బాధ్యతలు చేపట్టి మండలంలో ఉద్యమకారులు ఏకం చేసిన చరిత్ర కలదు శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ .ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.చేతుల మీదుగా. శనివారం ఘనంగా సన్మానించి అతనికి గుర్తింపుగా. ప్రశంస పత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తాను ఉద్యమకారుల సమస్యలపై ఫోరం ఏ బాధ్యత అప్పజెప్పిన నా వంతుగా పనిచేశానని ప్రశంస పత్రం సన్మానం చేయడం పట్ల ఆయన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.కు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చందుపట్ల సత్యపాల్ రెడ్డి



**ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 29/09**

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బీజేపీ సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్ తండ్రి సాంబయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదినకర్మకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి హాజరై వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారువారి వెంట రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి ,రామకృష్ణ, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, వనం దేవరాజ్ కొత్తపల్లి శ్రీకాంత్ కోమటి రాజశేఖర్ ,బాసానీ నవీన్ కదారి చంద్రమౌళి తదితరులున్నారు.

# జగిత్యాల జిల్లాలో హైడ్రా తరహా చట్టం తేవాలి

జిల్లా కలెక్టర్ ను,ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డిని కోరిన డాక్టర్ పేట భాస్కర్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల





రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయంతో తీసుకవచ్చిన హైడ్రా తరహా చట్టం జగిత్యాల జిల్లాలో అమలు చేయాలని అనేక చెరువులు కుంటలు అన్యాక్రాంతం అవుతు కబ్జాదారుల కబంధ హస్తల్లో బందీగా మారాయని వాటిని కాపాడలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి లను కోరినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తెలిపారు. శనివారం టిపిఎస్ జేఏసీ, కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ ఆద్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ బి సత్యప్రసాద్ ను, క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి లను కలిసి పలు సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కోరుట్ల లోని మద్దెలచెరువు, తాళ్లచెరువు, కంచెరకుంట మరియు గొలుసుకట్టు కాలువలు, శిఖం భూములు బఫార్ జోన్ల స్థలాలు వాగు పరివాహక ప్రాంతాలు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించాలని హద్దులు నిర్ణయించి కాపాడాలని కోరగ సానుకూలంగా స్పందించారని పేట భాస్కర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, నాయకులు బట్టు సుదర్శన్, షాహిద్ మహ్మద్ షేక్, శనిగారపు రాజేష్,ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం డి ముఖ్రామ్,ఎఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఆక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో స్వచ్ఛతా హి సేవా

**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**





కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను మరియు తడి పొడి చెత్త వేరు చేసే విధానాన్ని వివరించి వ్యాసరచన పోటీ నిర్వహించారు.ఇందులో 150 విద్యార్థులు పాల్గొన్నారని,ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉం చడం ద్వారా కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చుఅని పిల్లలు తెలుపడం జరిగిందని మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొప్పు వెంకటేష్ మరియు కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మాతాజీ లు మరియు ప్రభంధకారిని సభ్యులు ఉపాధ్యాయులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బదిలీ పొందిన వారిని వెంటనే రిలీవ్ చేయాలి

సర్దుబాటు జీవోను సవరించాలి – యు.ఎస్ .పి.సి డిమాండ్. అదనపు కలెక్టరు ద్వార ప్రభుత్వానికి వినతిపత్రం అందజేత



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఉపాధ్యాయుల హేతుబద్దీకరణ ఉత్తర్వులను సవరణ చేయాలని బదిలీలు పదోన్నతుల్లో అన్యాయం జరిగిన వారి అప్పీల్లను ను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్పిసి ఆధ్వర్యంలో నేడు సూర్యాపేట అదనపు జిల్లా కలెక్టర్ గారికి మెమొరాండం సమర్పించడం జరిగింది. జీవో ఎంఎస్ నెంబర్ 25 ను గతంలో ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించడం వలన నిలుపుదల చేసి, ప్రస్తుతం సర్దుబాటు పేరుతో సవరణ చేయకుండా తిరిగి అదే జీవోని అమలుపరచడం సమంజసం కాదు . జీవో నెంబర్ 25 ను సవరించిన తర్వాతనే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి. బదిలీ కాబడి రిలీవ్ చేయని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి నూతన పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. బదిలీలు పదోన్నతుల అప్పీల్లను సానుకూలంగా పరిష్కరించాలి. బోధనేతర పనులు, పాఠశాలల పర్యవేక్షణ నిమిత్తం ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి.. ఆంగ్లము మరియు తెలుగు మీడియం ఉన్న పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులను ఆ యా మీడియాలకు వేరువేరుగా పూర్తిస్థాయి ఉపాధ్యాయులు ఉండేలా చూడాలి. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి నాయకులు రేపాక లింగయ్య, జే. యాకయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు,సుభాని, జి వెంకటేశ్వర్లు, శంకర్ ,జ్ఞాన సుందర్, సైదా నాయక్, కృష్ణమూర్తి, మన్నూరు నాగన్న, సి, హెచ్ యాదగిరి, సి, హెచ్ వెంకటయ్య, ఎం.డి సాహెబ్ అలీ, అంగోత్ రాంసింగ్, పాల్వాయి బిక్షం ,కొరివి మధు, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు లేని ప్రజా రాజకీయాలే మా లక్ష్యం

పదేళ్ల పాటు అమరుల ఆశయాలు కాలగర్భంలో కలిశాయి

తెలంగాణ సాధన కోసం పోరాడినకుటుంబాలు చీకట్లో మగ్గాయి

ప్రభుత్వ పథకాలను ప్రజలకుచెరవేయాల్సిన భాధ్యత కార్యకర్తలదే సూర్యాపేటలో జరిగిన టిజెఎస్ ప్లీనరీసమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్కోదండరాం



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఏ ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందో ఆ ఆశయాలను గత పాలకులు పదేళ్ల కాలం పాటు అణగద్రొక్కారని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు,శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయ పడ్డారు.అందుకోసం జరిగిన అమరుల ఆత్మ బలిదానాల కుటుంబాలను ఆదుకోవాలని ప్రశ్నించిన ప్రజా గొంతు నొక్కిన నాటి ప్రభుత్వ భాద్యులు నేడు వారి చేతులోనే రాజకీయ బలిదానం అయ్యారని ఆయన విమర్శించారు శనివారం జిల్లా కేంద్రంలోని జె ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా పార్టీ ప్లీనరీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్డులు,నిరుద్యోగుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం వారి కుటుంబాలను ఏమర్చిందని ఆరోపించారు. సామాన్య ప్రజలు కోరుకున్న తెలంగాణ కాకుండా దొరల తెలంగాణను అనుభవించారని అన్నారు.అధికారంలో ఉన్నామని పరాన్న జీవులు లాగా అడ్డగోలుగా అవినీతి, అక్రమాలు చేసి నేడు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండి పడ్డారు.బిఆర్ఎస్ అధినేత తన కుటుంబ సభ్యులు నియామకాలు ఏర్పాటు చేసుకొని,నాటి మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు నిధులు సమకూర్చారని,వరుణ దేవుడి కరుణ వల్ల తెలంగాణ కి జలకళ వస్తే అట్టి నీళ్ళను కూడా తామే ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారు విమర్శించారు.అదే నీళ్ళ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.70 వేల కోట్లు అంచనా వేసి రూ.1 లక్ష 20 వేల కోట్లతో నిర్మాణం పూర్తి చేశారని తేల్చి చెప్పారు.అయినప్పటికీ వారి అక్రమాలు,కమీషన్ల వల్ల కాళేశ్వరం నేడు ఎందుకు పనికి రాకుండా పోయిందని అన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పుల కుప్పల వల్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఆదాయంలో నెలకు రూ.5 వేల కోట్ల అప్పులకు చెల్లించాల్సి వస్తుందని వెల్లడించారు.విద్యుత్ కొనుగోలులో సైతం ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పలేదన్నారు. ధరణి వల్ల పేదల భూములు అక్రమార్కుల చేతిలోకి వెళ్ళయని,అందువల్ల ఆర్ ఓ ఆర్ పై నూతన అధ్యయనం జరుగుతోందన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మనం అప్రమత్తంగా ఉంటూ ప్రజలు అరమయ్యేలా,అవి అర్హులకు చేకూరేలా పని చేయాలని కార్యకర్తలకు హిత బోధించారు.అటువంటప్పుడు వారి కుటుంబాలను న్యాయం చేకూర్చిన వారమవుతమని సూచించారు.ఇటువంటి మార్పు కోసం నాడు టిజెఎస్ పార్టీ స్థాపన జరిగిందని,నైతిక విలువలను కాపాడుకుంటూ సామాజిక ఉద్యమాలు కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పార్టీ జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ ప్లీనరీలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇన్చార్జి కుంట్ల ధర్మార్జున్,మరో ప్రధాన మొగంపల్లి ఆశప్ప,నాయకులు సర్దార్ వినయ్ కుమార్, నారబోయిన కిరణ్ కుమార్, బొడ్డు శంకర్, బచ్చలికూరి గోపి,వీరేశ్ నాయక్, కృష్ణారెడ్డి, చంద్రకాంత్,వినయ్,తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యం

లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలు అందజేత డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అంతారం గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామోహన్ రెడ్డి ఆదేశానుసారం డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోపాల్ నాయక్,గ్రామ మాజీ సర్పంచ్ దగ్గుల కృష్ణయ్య,మాజీ ఎంపీపీ అంజిలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని,ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఫ్రీ కరెంటు,మహిళలకు ఉచిత బస్సు,2 లక్షల రుణమాఫీ,500 కే సిలిండర్ ప్రతి హామీ ని పక్కగా నెరవేరుస్తున్నామని అన్నారు. అతి త్వరలో ప్రతి కుటుంబానికి డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యువసేన ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం.

హాజరైన సునీత రెడ్డి, మండల నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 28:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమర్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసనసభ్యురాలు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, స్థానిక శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు శివాజీ యువసేన యూత్ సభ్యులు,పిఎంజి యువసేన సభ్యులు తదితరులు నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

**ప్రజా గొంతుక సెప్టెంబర్ 28**

**అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**





అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కల్పన ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కల్పన మాట్లాడుతూ.విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని,అంకితభావంతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.విద్యార్థులు సమయపాల పాటిస్తూ నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఇంటర్మీడియట్ దశ అనేది చాలా కీలకమైనదని ఈ దశలో తీసుకునే నిర్ణయాలు జీవితానికి దోహద పడతాయని విద్యార్థులకు సూచించారు తదానంతరం విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అతహర్ ఆలి,రామకృష్ణ,చంద్రమౌళి,చంద్రశేఖర్,రాజేశ్వరి ,కుమార్,సుచరిత,రాణి ముత్యాలు,సతీష్,జగదీష్ మరియు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే "లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి"

న్యాయ సేవా సదనము భవనములో జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన
వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మన్స్ బివి నిర్మలా గీతాంబ, బి అపర్ణాదేవి

వరంగల్, సెప్టెంబర్ 28 (ప్రజా గొంతుక):




జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ-వరంగల్ చైర్మన్స్ బివి నిర్మలా గీతాంబ, బి అపర్ణాదేవి శనివారం తేదీ:28.09.2024 రోజున న్యాయ సేవా సదనము భవనములో "జాతీయ లోక్ అదాలత్" ను ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు జి ప్రేమలత, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - కార్యదర్శి ఎం సాయి కుమార్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - కార్యదర్శి జె ఉపేందర్ రావు మరియు ఇతర న్యాయమూర్తులు, హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఏసీపి మామునూరు తిరుపతి, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్, హనుమకొండ జిల్లా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్ మరియు ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్దం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మలా గీతాంబ మాట్లాడుతూ.. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరయి కేసును పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి అపర్ణాదేవి మాట్లాడుతూ.. స్నేహపూరిత వాతావరణం లో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీ పడాలని కక్షిదారులకు సూచించారు. వరంగల్ జిల్లా అదనపు జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవడం వల్ల కక్షిదారులకే శుభదాయకమని తెలిపారు. ఏసీపి తిరుపతి మాట్లాడుతూ.. రాజీ పడదగు కేసులలోని కక్షిదారులు కోర్టు చుట్టూ తిరగకుండా జాతీయ లోక్ అదాలత్ లో తమ కేసులను ఉపసంహరించుకోవాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో -09 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 3877పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు- 106, యమ్.వి.ఓ.పి. కేసులు- 66, (రూ.3,54,30,000/-) క్రిమినల్ కేసులు-3771 మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు- 40, (రూ.56,22,981/- ), ఎలక్ట్రిసిటీ పి.ఎల్.సి. కేసులు- 2311, పరిష్కరించడం జరిగింది. హన్మకొండ జిల్లాలో-08బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 7741 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు- 07, యమ్.వి.ఓ.పి. కేసులు-67 (రూ.3,50,75,000 /-), క్రిమినల్ కేసులు-7625, మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు- 42, (రూ.46,25,562/- ) పరిష్కరించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో-08, నర్సంపేట- 01 బెంచీలను, హన్మకొండ జిల్లాలో- 07 , పర్కాలలో- 01 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా లయన్స్ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయస్థానం బిల్డింగ్ మంజూరుకి కృషి: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



//ప్రజాగొంతుక న్యూస్// ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి // సెప్టెంబర్ 29//

పట్టభద్రుల %మీాజ% అభ్యర్థి గా పోటీ చేస్తున్న అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి శుక్రవారం మంచిర్యాల జిల్లా న్యాయవాదులను బార్ అసోసియేషన్ హాల్ లొ కలవడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంనకు సభ అధ్యక్షులుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండవరం జగన్ వ్యవహారించాడు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ మంచిర్యాల కోర్ట్ లొ చాలా సమస్యలు ఉన్నాయని, న్యాయవాదులు మరియు కక్షి దారులు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని కోర్ట్ కు కొత్త బిల్డింగ్ ఏర్పాటు మరియు వివిధ క్రొత్త కోర్ట్ ల మంజూరు గురుంచి కృషి చేయాలనీ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న అభ్యర్థి నరేందర్ రెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పలువురు న్యాయవాదులు మాట్లాడిన అనంతరం ముఖ్య అతిధిగా వచ్చిన నరేందర్ రెడ్డి న్యాయవాధులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్య సంస్థలను స్థాపించి ఎంతో మంది విద్య వంతులను తయారు చేసానని మరియు ఎంతో మంది నిరుద్యోగులకు మా విద్య సంస్థలో ఉద్యోగాలను కలిపించానని అన్నారు. జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల ఐదు వేల రూపాయల జీవనభృతి ఐదు సంవత్సరంల వరకు ఇప్పిస్తాని, హెల్త్ కార్డ్స్ పరిమితి పది లక్షల వరకు పెంచుతానని అలాగే కోర్ట్ బిల్డింగ్ సమస్య ఎన్నో సంవత్సరంల నుంచి ఉన్న ఇప్పటి వరకు గెలిచిన ప్రతినిధులు పట్టించు కొక పెండింగ్ ఉంటున్నా కోర్ట్ బిల్డింగ్ మరియు మన జిల్లాకు రావాల్సిన కొత్త కోర్ట్ ల సమస్య త్వరగా నెరవేరుస్తానని హామీ ఇస్తున్నానని కావున ప్రతి ఒక్క న్యాయవాది ఓటు వేసి ఎంఎల్సి గా గెలిపించగలరని అన్నారు. ప్రతి ఒక్క గ్రాడ్యుడేట్ నవంబర్ ఆరు తేదీలోపు ఓటర్ గా నమోదు చేయుంచుకోవాలని కోరారు. తధానంతరము ముఖ్య అతిధి అయినా నరేందర్ రెడ్డి ని బార్ అసోసియేషన్ కమిటీ శాలువా తో సన్మానం చేయగా బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులను నరేందర్ రెడ్డి శాలువాల తో సన్మానం చేసాడు. ఇంకా ఈ కార్యక్రమంలొ బార్ అసోసియేషను ప్రెసిడెంట్ బండవరం జగన్, వైస్ ప్రెసిడెంట్, కటుకూరి గంగయ్య, జాయింట్ సెక్రటరీ ముల్కల కనకయ్య, కోశాధికారి అల్లెం శ్రీనివాస్, క్రీడల కార్యదర్శి నోముల సంతోష్ గౌడ్, లైబ్రరీ కార్యదర్శి సాగె గురువయ్య, మహిళ కార్యదర్శి రాధిక, ఏపీపీ పులి రాయమల్లు మరియు న్యాయవాదులు ఆకుల రవీందర్, ఆర్ రాములు, అనిల్ రాజ్, మైదం లక్ష్మినారాయణ, లింగంపల్లి శరత్ బాబు, అరమండ రవి కుమార్, యాదగిరి భరత్, ఆగాల్ డ్యూటీ సత్యనారాయణ, రాజా రమేష్, ఇండ్ల వెంకటి,సుంకు లక్ష్మినారాయణ,నంది మహేందర్, తులా ఆంజనేయులు, సునీల్ శాంతి, దేవి నవీన్ శ్రీనివాస్, నల్లాల మహేష్, కిషన్, రమణ రెడ్డి, ఉదయ్ మహిళా న్యాయవాదులు ఉమా మహేశ్వరి, సువర్ణ, లావణ్య, రమ్య మరియు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సర్వ సభ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ చిన్నంబావి ప్రతినిధి సెప్టెంబర్ 28



చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోప్పునూర్ నందు సర్వసభ సమావేశం చైర్మన్ బగ్గారి నర్సింహారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్స్ తొ కలిసి పలు అంశాల పై చర్చించారు. మొత్తం సంఘంలో లో 1340 మంది రైతులకు గాను 754 మందికి రుణమాఫీ జరిగిందన్నారు. 556 మంది రైతుల ఖాతాల్లో రుణాలు తిరిగి చెల్లించండం జరిగింది అని మాఫీ అయిన రైతులు తిరిగి రుణం పొందడానికి సంఘ %జజూా% నాగరాజు ను సంప్రదించగలరని చైర్మన్ తెలిపారు. సంఘంలో ఫర్టీలైజర్ యూరియా, 20.20.0.13, 28.28.0,పోటాష్,ఆమోనియా, 14.35.14 టార్పాలిన్ కవర్స్ కూడా అందుబాటులో ఉన్నాయనీ కావలసిన రైతులు కోప్పునూర్ సంగం కార్యాలయం లో సంప్రదించండి. ఈ కార్యక్రమం లో %జజూా% నాగరాజు డైరెక్టర్లు పక్కిర్ రెడ్డీ,దేగ శేఖర్ భగవంతు,తిప్పల మద్దిలేటీ,చిన్య నాయక్,రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.
సీఐటీయు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శనివారం సీఐటీయు ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,నాన్ పర్మినెంట్ ఉద్యోగ,కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవో కి వినతిపత్రం ఇచ్చినారు ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాసు మాట్లాడుతూ.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల అన్ని రంగాలలో తాత్కాలిక ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది. 1991 నుండి అనుసరిస్తున్న ఈ విధానాల వల్ల ఉద్యోగ భద్రత పోయి హైర్ %ఉ% ఫైర్ సిస్టమ్ వచ్చింది. 2014 నుండి కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాల్లో మార్పు చేశారు. 29 చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చింది. కనీస వేతనానికి గ్యారంటీ లేకుండా చేసింది. 8 గంఎల పనిదినానికి బదులు 12 గంఎల పనిదినం ప్రవేశపెట్టింది. యజమానులకు అనుకూలంగా కార్మిక శాఖను ఫెసిలిటేట్ డిపార్టుమెంట్గా గా మార్చింది.పర్మినెంట్ వ్యవస్థను, హక్కులను పూర్తిగా రద్దు చేసింది. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, క్యాజువల్ విధానాలలో టెంపరరీ, డైలివేజ్, అప్రెంటీస్, పీస్ రేటేడ్, హెరీమ్ బేస్డ్ వర్కర్స్ పేరుతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నది. ఈ సందర్భంగా పేర్కొన్నారు సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్, నాన్ పర్మినెంట్, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, శాఖల్లోని కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్, యూనివర్సిటీ నాన్ టీచింగ్, మున్సిపల్, గ్రామ పంచాయితీ తదితర స్థానిక సంస్థలు, వైద్య ఆరోగ్య రంగం, విద్యుత్ రంగం, సింగరేణి, ఆర్టిసి తదితర రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి,కనీస వేతనాలు పెంచాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, 1979 వలస కార్మిక చట్టం పటిష్ఠంగా అమలుపర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలి.లేకుంటే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వరి, గోమాస ప్రకాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,రాజన్న, మహేందర్ మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు,గట్టు మహేందర్ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి, సింగరేణి కాంట్రాక్ట్, కన్వెయన్స్ కార్మికులు, మున్సిపల్, హాస్టల్ వర్కర్స్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# 81,85 జీవో నెంబర్ ప్రకారం

## వీఆర్ఏలకు ఉద్యోగాలు కల్పించాలి

ఎమ్మెల్యేకు ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన వీఆర్ఏలు
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్




ప్రభుత్వం విడుదల చేసిన జీవో 81, 85 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని వీఆర్ఏలు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాసంలో కలిసి వినతి పత్రం అందించి మరియు తాసిల్దార్ ఆఫీస్ ముందల ఎమ్మార్వో పురుషోత్త గారికి వినతి పత్రం అందించి శుక్రవారం వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ నియామక పత్రాలు అందించాలని కోరారు. అదేవిధంగా వీఆర్ఏ వారసులము ఉన్నత విద్యా అర్హతలు కలిగి ఉండి మా సేవలను ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మా వంతు కృషి చేస్తున్నాము. అదేవిధంగా జీవో ఇచ్చినప్పటినుండి ఇప్పటివరకు 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏలు 265 మంది మరణించారు. అలాగే 25 మంది వారసులు మరణించారు. కానీ ఇప్పటివరకు మేము చేసే పనికి మా కుటుంబ పోషణకు చాలా ఇబ్బందుల్లో ఉన్నాం దయచేసి నియామక పత్రాలు అందించి రెగ్యులరైజ్ చేస్తూ మమ్మల్ని ఆదుకోండి అని వీఆర్ఏలు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.నర్సింలు వీఆర్ఏ గోపాల్ వీఆర్ఏలు వినతి పత్రం అందజేశారు.

## తిప్పా పురం సర్కార్ బడి కి టైం కి రాని ఉపాధ్యాయుడు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
విద్యార్థులు తల్లిదండ్రుల ఆందోళన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల, గ్రామ పంచాయతీ పరిధిలో గల గోరుగొండా గ్రామం లో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు కారం కన్నారావ్ ఆద్వర్యం లో సందర్శించగా పాఠశాల ఉపాధ్యాయుడు అయిన మన్ లాల్ గత 3 నెలలనుంచి పాఠశాలకు 9. 00 కి వచ్చి అటెండెన్స్ పెట్టుకొని 10.00కీ వెళ్ళిపోతున్నాడు.అని గ్రామస్తులు చెప్పడం జరిగింది. అలాగే అక్కడ ఒక్క వాలంటీర్ నీ నియమించి తనకి 3000 రూపాయలు జీతం ఇచ్చుకుంటూ పిల్లలకు పాఠాలు బోధించమని చెప్పి అతను ఆఫీస్ లో మీటింగ్ ఉందని వెళ్ళిపోయేవాడు.దీన్ని విచారించి తగు చర్యలు తీసుకోగలరని అధికారులకి విన్నపం.

## దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరిని రాహుల్ గాంధీ బయటపెట్టిండు

అంతర్జాతీయ వేదికగా భారత్ ఖ్యాతిని దిగజార్చేందుకు కాంగ్రెస్ కుట్ర
అన్నివర్గాల అభివృద్దే బీజేపీ ఎజెండా
బోసుపల్లి ప్రతాప్" బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు,రాష్ట్ర సీనియర్ నాయకులు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




బీజేపీ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్ గారి అధ్యక్షతన స్థానిక బీజేపీ కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోసుపల్లి ప్రతాప్ ,బీజేపీ సీనియర్ నాయకులు,బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారుకార్యక్రమంలో బీజేపీ స్థానిక నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు విట్యాల నరసింహ,ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి శివశంకర్,ఎస్సీ మోర్చ మున్సిపల్ అద్యక్షులు సురేష్,ఎస్సీ మోర్చ మండల అద్యక్షులు సంగెం శ్రీకాంత్,నవీన్, మోటే శ్రీనివాస్,మల్లేష్, పవన్ తదితరులు పాల్గొన్నారుబోసుపల్లి ప్రతాప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ విచక్షణ లేని మనిషి అని మన దేశ సంస్కృతి సాంప్రదయాలు తనకు తెలియవని,వారు మాట్లాడిన విషయాలు ఈ దేశంలో కానీ ప్రపంచ దేశాలలో కానీ పరిగణనలోకి తీసుకునేంత సిరియస్ నెస్ లేకుంటాదని,వారు ఈ దేశ ఖ్యాతిని దిగజార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారుకాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ,ముందునుంచే దళితుల పట్ల కాంగ్రెస్ పార్టీ వివక్ష చూపుతుందని దానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి అని,కాంగ్రెస్ పార్టీ వైఖరినే రాహుల్ గాంధీ మాట్లాడాడని అన్నారుపార్లమెంటు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఒక ఎజెండా తీసుకుంది అది ఏంటంటే?బీజేపీ పార్టీ ఈ దేశంలో అధికారంలో కి వస్తే ఎస్సీ రిజర్వేషన్ లు తొలగిస్తుందని,కానీఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలి రాహుల్ గాంధీ వాక్యాలపైనఅమెరికా లో జరిగిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ఎస్సీ రిజర్వేషన్ లు తొలగిస్తుందని మాట్లాడారు. దీనిపై కాంగ్రెస్ వక్రబుద్ధి బయటపడిందని అన్నారుదీనిపై కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ఎజెండా బీజేపీ ది,ఎస్సీలకు సముచిత స్థానం బీజేపీ పార్టీ లోనే ఇది ప్రజలు గమనిస్తున్నారు కాబట్టే మూడో సారి ప్రధాని బీజేపీ అభ్యర్థి శ్రీ నరేంద్రమోదీ గారిని గెలిపించుకున్నారని, మీ మాయ మాటలు ఎవ్వరూ నమ్మే స్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు

పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి



చౌడాపూర్, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి దుకాణ యజమానులను పిలిచి ప్లాస్టిక్ నిషేధంపై అవగాహణ కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటంవల్ల పర్యావరణము దెబ్బ తినడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామ ప్రజలు కూడా కిరాణా షాపులకు వెళ్ళేటప్పుడు గొనె సంచి గాని బట్ట సంచి గాని తీసుకొని సరుకులు తెచ్చుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజు,శ్రావణ్,శేషి,రవి, నరేందర్,ఉస్మాన్,హమద్,వీరేషం, శివకుమార్,బి.వెంకటేష్,రాములు, బంధ్యయ్య,శ్రీను,నరేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి

బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 29/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం మండలంలో పార్టీ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి శనివారం అప్పయ్యపల్లి నేరేడువల్లి కాట్రపల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించడం జరిగింది అని మండల మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి గ్రామంలో జెండా ఎగరడం ఖాయమని ఇప్పటి నుండే పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఐకమత్యంతో కలిసికట్టుగా ఉంటూ ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో అన్ని సర్పంచులను ఎంపిటిసిలను గెలిపించుకునే విధంగా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వాతి -విష్ణువర్ధన్ రెడ్డి,గడిపే విజయ విజయ్ మాజీ సర్పంచ్ అరికల్ల ప్రసాద్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ముఖ్య నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఘంట శ్యామ్ సుందర్ రెడ్డి మారేపల్లి మోహన్ కరుణ్ బాబు, నమిత బాజీ అశోక్ అప్పయ్య పల్లె మాజీ సర్పంచ్ సంజీవరావు నేరేడుపల్లి యూత్ నాయకులు బెరుగు రాకేష్ కాట్రపల్లి గ్రామ శాఖ నాయకులు ఎలీషా భాస్కర్ మధు శంకర్ శీను బిక్షపతి రవి చంద్రమౌళి పాల్గొన్నారు.

## ఆర్థికసహాయంఅందించినయూవతచేయూత సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :



యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 24 మంది గ్రూప్ సభ్యులు గా ఏర్పడటం జరిగింది.శుక్రవారం చేమాను లక్ష్మమ్మ మరణించటంతో వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.యువత చేయూత సభ్యులు బాదమోని శ్రీనివాస్ గౌడ్,పున దినేష్,ఏ టీ కృష్ణ,బోలె సైలెష్, అబ్దుల్ ఖయ్యూమ్,తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం కళాశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తాం

కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో తహసిల్దార్






ప్రజా గొంతుక ప్రతినిధి /దుమ్మగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని మండలంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తూ విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచే చొరవ తీసుకుంటానని దుమ్ముగూడెం మండల తహసిల్దార్ ఎం. అశోక్ కుమార్ దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు తెలియజేశారు. శనివారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్. కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా విచ్చేసిన ఇంచార్జ్ ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. సులోచన రాణి మాట్లాడుతూ దుమ్ముగూడెం కళాశాలలో పూర్వ విద్యార్థులు సాధించిన ఫలితాలను దృష్టిలో ఉంచుకొని, వారి కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన టీజీవో అధ్యక్షులు వెంకట పుల్లయ్య తన సంగీతాన్ని విద్యార్థులకు వినిపించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షులు శేషు బాబు, సెక్రటరీ శంకర్, జి జే ఎల్ ఏ జిల్లా అధ్యక్షులు ఎండి కుర్షిన్ అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ - 475 అధ్యక్షులు శ్రీ నందికొండ వెంకన్న, తెలంగాణ లెక్చరర్స్ అసోసియేషన్ - 711 అధ్యక్షులు బండి. వెంకటేశ్వరరావు, ఇతర కళాశాలల ప్రిన్సిపల్స్ అధ్యాపకులు హాజరై వారి అమూల్యమైన సందేశాలను విద్యార్థులకు తెలియజేసి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం అనంతరం కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో తోటి విద్యార్థులను అలరిస్తూ ఆనందోత్సాహాల నడుమ సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ ఇంటర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటుగా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పుల పంపిణీ....

**పేద విద్యార్థులకు అభివృద్ధి కొరకై కృషి**

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**





అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని దిర్సంపల్లి తండా(ఐలాబాద్ తండా) లో శనివారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల అభివృద్ధి అధికారి మహేష్ బాబు చేతుల మీదుగా కిట్స్ ( బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహేష్ బాబు మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ వంతుగా సేవా చేయడం చాలా సంతోషమన్నారు. తండాలను ఎంచుకుని సేవచేయడం పెద కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కిట్స్ (బ్యాగులు, మ్యట్లు, చెప్పులు) పంపిణీ చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సోమలింగం, అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లవి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, ఎమ్మార్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమం

**ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/సెప్టెంబర్ 28:-**





చిన్నంబావి మండల పరిధిలో ఈ రోజు జాతీయ పోషణ మాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్ర్యమంలో పోషకాలు గల ఆహారం ఆకుకూరలు, కూరగాయలు పాలు పండ్లు ఎక్కువగా తీసుకోవడంతో ఆరోగ్యంగా వుండగలుగుతామని గర్భిణీలు,బాలింతలు,పిల్లలు కీషోర బాలికలు పోషకాహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్ర్యమంలో ఎమ్ పి డి ఓ రమణారావు,ఎమ్ ఆర్ ఓ ఎమ్ డి ఇక్బాల్ %ఐ% శ్రీనివాసులు,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఆసియా బేగం,%=×% రాముడు,పంచాయతీ సెక్రటరీ మనిగౌడ్,అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులలో ధరణి ఆపరేటర్లు నెలనెలా జీతం అందించాలి

**ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 28**



మహమ్మదాబాద్ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన ధరణి ఆపరేటర్ : తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ధరణి ఆపరేటర్ల అందరికీ ప్రభుత్వ జీవో ప్రకారం క్రమం తప్పకుండా ప్రతి నెల జీతాలు అందించాలని ధరణి ఆపరేటర్ల రాష్ట్ర యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం మహమ్మదాబాద్ మండల తాసిల్దార్ తిరుపతయ్యకు ధరణి ఆపరేటర్ ఉషనయ్య వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీతాలు రాక 6నెలలు కావస్తుందని కుటుంబాలు గడవాలంటే నెలనెలా అప్పులు చేసి కుటుంబాన్ని నడిపిస్తున్నామని తమ బాధను ప్రభుత్వం పట్టించుకోని నెల నెల జీతం వచ్చే విధంగా చూడాలని అలాగే ప్రభుత్వం నుండిఒక్కొక్క ఆపరేటర్కు ఇచ్చే జీతం లో నుండి థర్డ్ ఏజెన్సీ ద్వారా జీతాలు రావడం వల్ల సగం జీతం కూడా రావడంలేదని జీతాలు సరిపోక తీవ్రంగా నష్టపోతున్నామని ఏజెన్సీ ద్వారా కాకుండా నేరుగా ఆపరేటర్లకు ప్రభుత్వం నెల నెల జీతాలుఅందించాలని అలాగే కంప్యూటర్ ఆపరేటర్లకు ఇచ్చే జీతాన్ని తమకు వర్తించే విధంగా జీవో ఇచ్చి వెంటనే తమ సమస్యలు ప్రభుత్వం పట్టించుకోని ధరణి ఆపరేటర్ల కష్టాలు గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచిత గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేత

**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారంటీల అమలులో భాగంగా దోమ మండల పరిధిలో వివిధ గ్రామాల మహిళలకు ఉచిత సబ్సిడీ గ్యాస్ పత్రాలను అందజేయు కార్యక్రమంలో గౌరవనీయులు పరిగి శాసనసభ్యులుశ్రీ డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి గారితో కలిసి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి. మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి. ఎంపీడీవో మహేష్ బాబు. వివిధ హోదాలలో ఉన్న ఉన్నతాధికారులు పాల్గొనడం జరిగింది.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై పోరాడుదాం

**ఏ ఐ వై ఎఫ్ పట్టణ కార్యదర్శి ఏడెల్లి శ్రీకాంత్**

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**




భగత్ సింగ్ కలలు గన్న స్వాతంత్ర్య ఫలాలు నేటికీ యువతకు అందకపోవడం బాధాకరమని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య, వైద్య, ఉపాధి హక్కుల సాధనకై పోరాడుదాం అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) సూర్యాపేట పట్టణ కార్యదర్శి ఏడెల్లి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. షాహీద్ భగత్ సింగ్ 117వ జయంతి ని పురస్కరించుకుని డి మార్ట్ సెంటర్లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను తరిమికొట్టిన అగ్రగణ్యులలో భగత్ సింగ్ ప్రథముడని వారు అన్నారు. అటువంటి భగత్ సింగ్ ఆశయాలను, స్ఫూర్తిని దేశ యువతకు తెలియపరచకుండా నేటి పాలకులు కుయక్తులు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్య అనంతరం కలలు గన్న దేశ స్థితిగతులు నేటికి పూర్తిగా మారకపోవడం విచారకరమన్నారు. దేశంలో ఆకలి మంటలతో కోట్లాదిమంది ప్రజలు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దేశానికి స్వాతంత్ర్యం అంటే విద్య, వైద్యం, ఉపాధి, స్వేచ్ఛ, సమానత్వం వంటి వసతులను దేశ ప్రజలకు సమానంగా అందించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని భగత్ సింగ్ కలలు కన్నారని వారు గుర్తుచేశారు. కులాలు, మతాలకు అతీతంగా దేశ పౌరులు భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని వారు పిలుపునిచ్చారు.భగత్ సింగ్ కలలు గన్న అవినీతి లేని నూతన సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బూర సైదులు, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు నిమ్మల ప్రభాకర్ పట్టణ కోశాధికారి తాళ్ల సైదులు, నవీన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను యువత కాపాడాలి :: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీస్.

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**





ములుగు సెప్టెంబర్ 28: మన దేశ సంస్కృతి సంప్రదాయా లను యువత కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీస్. యువతను కోరారు.శనివారం జిల్లా కేంద్రం లోని గిరిజన సంక్షేమ భవనంలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు, సైన్స్ మేళా, యువజన కళకారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరై స్వామి వివేకానంద్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయ టానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు .జిల్లాలోని కళాకారులు ప్రదర్శించిన యువజన ఉత్సవాలకు మంచి స్పందన లభించింది. జిల్లాలోని కళాకారులు తమ కలలను ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా యువజన క్రీడా అధికారి ఇంచార్జీ తుల రవి, జిల్లా ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్

**పిఎన్పిఎస్ వ్యస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్**




కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం వివేకానంద ప్రధాన చౌరస్తా పెద్దగెట్ దగ్గర పిఎన్పిఎస్ వ్యస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమర యోధుడు,భారతీయ విప్లవకారుడు భగత్ సింగ్ జయంతి ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుడు,ప్రఖ్యాత ఉద్యమకారుడు,ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడని కొనియాడారు.విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగేనని తెలిపారు.భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో భగత్ సింగ్ ఒకడని అన్నారు.ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా కొనియాడబడుతున్నాడు.భారత్‌లో బ్రిటీషు పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను జన్మించాడని పేర్కొన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్,రఘు,హరికృష్ణ, గ్రామ యువత,గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా కు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధులు మంజూరు.

**ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి (కరుణాకర్ ) సెప్టెంబర్ 28.24.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి జిల్లాకు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా కామారెడ్డి జిల్లాకు రూ. 6,53,68,802/- ల నిదులు మంజూరు కాబడినవి అందులో నుండి ట్రాక్టర్ ఈఎంఐ కొరకు రూ. 19,73,431/-, స్వచ్ఛదనం పచ్చదనం కొరకు రూ. 2,76,49,076/-, మల్టీపర్పస్ వర్కర్స్ రెమ్యూనరేషన్ కొరకు (1982) మంది కొరకు రూ. 1,99,52,295/- లు మంజూరు చేయబడినవి ఇట్టి నిదులను గ్రామ పంచాయతీల స్టేట్ ఫైనాన్షియల్ ఫండ్ అకౌంట్ ల యందు జమచేయబడినవి. మరియు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమములో భాగంగా జిల్లా యందలి మల్టీ పర్పస్ వర్కర్లకు తేది: 26-09-2024 నుండి తేది: 28-09-2024 వరకు సంబందిత ఆరోగ్యకేంద్రాలలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా అవసరమైన మందులను పంపిణి చేయడం జరిగినది.

# నూతనంగా నియమించబడిన మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్



**ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్**

దోమ మండల పరిషత్తు కార్యాలయంలో నూతనంగా నియమించబడిన మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి అయినటువంటి రామకృష్ణ. శాలువాతో సన్మానించి బాధ్యతలు అప్పగించడం జరిగింది గతంలో కుల్కచర్ల లో పనిచేసిన మండల పంచాయతీ అధికారి బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్. మండల పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రమేష్, కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు..

# సామాన్యులకు బిగ్ షాక్ భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు




**ప్రజా గొంతుక న్యూస్ ప్రతి నిధి అనుముల మండల**

సామాన్యులకు మరోసారి బిగ్ షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. నూనె ధరలు లీటర్‌పై ?20-45 వరకు, వెల్లుల్లి కిలో ?300 నుంచి ?360, అల్లం కిలో ?100 నుంచి ?150, ఎండుమిర్చి ?200 నుంచి ?240, పెసరపప్పు ?150, మినపప్పు 135, కందిపప్పు ?150 నుంచి ?175కు పెరిగాయి. ఉల్లి ధరలూ కేజీ ?60 కి తగ్గడం లేదు. నిత్యావసరాల ధరలు భారీగా పెరడంతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు.



# కాంగ్రెస్ కార్యకర్తలను నాగపురి కిరణ్ పరామర్శ

# లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు జగనన్నకు ఉంటాయి..

**జగన్ వీరాభిమాని బొడ్డు ప్రవీణ్**

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



ప్రముఖ దేవస్థానం యాదగిరిగుట్ట లోని వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి, జగన్ ఆదేశాల మేరకు జగనన్న వీర అభిమాని తెలంగాణ రాష్ట్ర నాయకులు బొడ్డు ప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ, తిరుపతిలోని రా జకీయ లబ్ధి కొరకు లడ్డును రాజకీయం చేసినటువంటి చంద్రబాబు దేవుడు ఆయన పైన చర్యలు తీసుకోవాలా ఆ దేవున్ని వేడుకోవడం జరిగిందని, ఏ తప్పు చేయని వైయస్సార్ నాయకుల పైన అబాండాలు వేస్తున్నటువంటి చంద్రబాబు నాయుడు ఆయన ఎన్నికల్లోని ఇచ్చినటువంటి పేద ప్రజలకు హామీలను నెరవేర్చడము చేతకాక ప్రతిపక్ష నాయకుడిపై ఏదో విధంగా బురద చల్లి రాజకీయ కోణంలో ఇలాంటి దుర్మార్గ చర్యలు చేస్తున్నాడుఅని అందుకు తెలంగాణలోని పవిత్రమైనటువంటి యాదగిరిగుట్టలోని ఆ దేవుని ఆశీస్సులుప్రజా ఆశీస్సులు జగనన్న పై ఉండాలని

యాదగిరిగుట్ట సాక్షిగా తెలంగాణ ప్రజలు ఆంధ్ర ప్రజలు గమనించాలని హామీ ఇచ్చిన గ్యారంటీలో అమలు చేయని చంద్రబాబు నాయుడు తెలంగాణలోని ఏదో చేస్తానని కార్యకర్తలకు మభ్యపెడుతూ తెలంగాణలప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఇలాంటి దుర్మార్గ చర్యలు కూడా నీచమైన పనులు కూడా ఒక చంద్రబాబుకే సాధ్యమని తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జయరాజు, నిజంగా కృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ నియోజకవర్గం, బచ్చన్నపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త యాదగిరి తండ్రి మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి నేనున్నానని ధైర్యం నింపారు. బసిరెడ్డిపల్లి గ్రామ నిరుపేద ముదిరాజ్ సామాజిక వర్గ కుటుంబానికి పొన్నబోయిన ఇందు నూతన్ ప్రసాద్ చిన్న వయసులో వెన్నుపూస సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా, నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే మన ప్రాంతానికి ఏ సమస్య వచ్చిన నేనున్న అని పలికే మన ప్రాంత సుపరిచితుడు రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి లక్షయాభైవేల రూపాయల(1,50,000) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని భాదిత కుటుంబసభ్యులకు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులుమాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ (ఎల్ ఓ సి )ని మంజూరు చేయించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి,బచ్చన్నపేట మాజీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, బాలకిషన్ గౌడ్ ,చెరుకూరి శ్రీనివాస్, ఎండి గౌస్, దాచేపల్లి రాజయ్య ,జంగిలి స్వామి, రాజేష్ ఖన్నా, కంఠం కరుణాకర్, దాసరి శేఖర్,బసిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బాలగోని కనకయ్య, కడకంచి కొమురయ్య, కొడవటూరు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం శ్రీను, నిమ్మ కరుణాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరబోయిన వెంకటయ్య, చెప్పల చంద్రయ్య, బాలగోని నరసింహులు, బాలగోని బిక్షపతి, బాలగోని కిష్టయ్య, పంజల కర్ణాకర్, సిహెచ్ కనకయ్య, నల్ల మల్లయ్య కొమ్ము లక్ష్మయ్య, పంజాల శ్రీకాంత్, భైరగొని వెంకటేష్, బండకింది వెంకటేష్, కామిడి బుచ్చిరెడ్డి కుక్కసావు సాంబయ్య, పంజల సురేష్, అతుకురు ఐలయ్య, చెప్పల సిద్దిమల్లయ్య,జి.కరుణాకర్ ఎద్దు ఆంజనేయులు,కల్ల ఉప్పలయ్య, కొమ్ము మారుతి,ఉదయ్,రవి, నరేందర్, రాజు, జాగీరు రాజు , బాబు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం”

**“ఏ జి హెచ్ ఎస్ అంకంపాలెం పాఠశాలలో ఘనంగా సన్మానోత్సవ కార్యక్రమం”**





**భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:**

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో జిల్లాలోని వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఏ జి హెచ్ ఎస్ అంకంపాలెం ప్రధానోపాధ్యాయులు మరియు స్టాఫ్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా చాలా సంవత్సరాల వరకు పాఠశాలలో పిల్లలకు విద్యాబోధన చేసిన స్మృతులను వారి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకొని ఆనందం వ్యక్తం పరచడం చేశారు ఈ నేపథ్యంలో కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలల్లోని చిన్నారులు సర్వతోముక ప్రగతి సాధించి జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని చిన్నారులకు ఆశీస్సులు అందించారు పిల్లలకు విద్యాబోధన అందించి వారి జీవితాలలో వెలుగులు నింపే వృత్తిలో ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత హెచ్ఎం వై కే డి భవాని పాఠశాల కొత్త హెచ్ఎం శారద గత ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్లు సబ్జెక్ట్ టీచర్లు ఆఫీస్ సభార్డినేట్ పాఠశాల వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలోఇటీవల మరణించిన కుదుడుల బసవయ్య ,సిద్దమ్మ, కుటుంబ సభ్యులను తమ్మడపల్లికాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున పరామర్శించి 5000/. ఆర్థిక సహాయంఅందించారు, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుంది అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షులు దాసరి శ్రీనివాసరెడ్డి,రాజిరెడ్డి,చందు,రాజయ్య,రాజు,బుచ్చిరెడ్డి,నాగరాజు,ప్రభాకర్ రెడ్డి,యాదగిరి, రమేష్,నర్సయ్య,స్వామి,బాలరాజు,లింగారెడ్డి పాల్గొన్నారు.